

## కార్పెంటర్ల ఇండ్లపై అటవీ అధికారులు దాడులు


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 24 మార్చి, 2024 | పేజీలు : 05


# విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**ప్రజాపక్షం/ మంచిర్యాల ప్రతినిధి :** జిల్లాలో జరుగుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌బిహెచ్‌వి పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పరీక్ష గదులు, సిసి. టి.వి. రూమ్, పరీక్ష కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థుల కొరకు అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు 52 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి ముఖ్య పర్యవేక్షకులు, డిపార్ట్మెంటల్ అధికారులు, సంరక్షకులు (కస్టోడియన్లు), ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని, పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించడం జరుగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షా కేంద్రం నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాభీమ్ యాత్రను జయప్రదం చేయాలి

కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంఎల్ఎ గంగుల



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** అంబేద్కర్ యూత్ ఆద్వర్యంలో ముద్రించిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ యాత్ర కరపత్రాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ డాక్టర్ భీంరావు అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14 ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు కిసాన్ నగర్ నుంచి కోర్టు చౌరస్తా వరకు భీమ్ యాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నగరంలో ఈ యాత్ర కిసాన్ నగర్ లక్ష్య స్కూల్ నుంచి టవర్ సర్కిల్, బస్టాండ్, గీతాభవన్, ఐబి చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్, కొమ్ముల కరుణాకర్, గసికంటి దీపక్, మాతంగి సుమిత్, ఆసంపెల్లి వినయ్ సాగర్, దాసరి సాయిచరణ్, తాంద్ర రాకేష్, ఎనుగందుల కళ్యాణ్, దాసారపు వంశీ, ఇటుకల డేవిడ్, కట్కూరి శ్రీకృష్ణ, జయాకర్, చంటి, అజయ్, ప్రభాస్, రతన్, గణేష్, శేఖర్, సిద్దు తదితరులున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డిని సన్మానించిన కరీంనగర్ రెడ్డి సంఘం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆర్‌బివిఆర్‌ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు సన్మానించారు. ఉమ్మడి కరీంనగర్ జిలా ఆర్‌బివిఆర్‌ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి ఆద్వర్యంలో కార్యవర్గ సభ్యులు శనివారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో రెడ్డి కులబాంధవుల కోసం అనాధ వృద్దుల ఆశ్రమం నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. అదే విధంగా రెడ్డి విజ్ఞాన పరిషత్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న బిఈడి కాలేజీ బాలికల వసతి గృహం అసంపూర్తిగా ఉందని, దాని నిర్మాణం పూర్తి చేయడానికి రూ.2 కోట్ల నిధులు కేటాయించాలని వివరించారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ఇందుకు సంఘం సభ్యులు సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గన్ను మహేందర్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, పెండ్యాల రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారం జగన్నాథ రెడ్డి, ద్యావ భాస్కర్ రెడ్డి, దాసరి రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులు చింతల శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, న్యాలకొండ ప్రసన్నారెడ్డి, రావుల కిరణ్ రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

# అలేఖ్య కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం ...మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఇటీవల ఖానాపూర్ మున్సిపాలిటీ,అంబేద్కర్ నగర్ కాలనీ లో ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన, అలేఖ్య కుటుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తెలిపారు. పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన ఆమె, శనివారం ముందుగా పట్టణంలోని అలేఖ్య కుటుంబాన్ని సంపర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబాన్ని,తల్లిదండ్రులను,ఘటనలో గాయపడిన వేరొక మహిళను,చిన్న బిడ్డను,ఆమె ఓదార్చారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ సందర్భంగా తాను ఏమీ మాట్లాడలేనని,అయితే ఈ విషయం ప్రభుత్వానికి, నివేదిక సమర్పించానని, ఘటన రోజుననే,తాను జిల్లా ఎస్పీతో అన్ని వివరాలు సేకరించానని, కుటుంబానికి అన్ని విధాలా న్యాయం చేసి,నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని, ఆమె అన్నారు.కార్యక్రమంలో ఆమెతో పాటు,ఎమ్మెల్యే వేడమా బొజ్జు,పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు,మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్,నాయకులు జన్నారపు శంకర్,గొర్రె గంగాధర్ తదితరులు ఉన్నారు.

# ముగిసిన పోషణ్ అభియాన్ ఉత్సవాలు



## ఎస్.వి పాఠశాలలో హోలీ సంబరాలు



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని ఎస్.వి ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ముందస్తు హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి యేటా ఫాల్గుణ మాసం చివరి పౌర్ణిమ రోజున హోలీ పండుగను జరుపుకుంటారని, హోలీ అనేది రంగుల పండుగ, వసంత రాకకు ప్రతీకగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రియమైన వారిపై ప్రేమ అనురాగాలు పంచడానికి ఒకరిపై ఒకరు రంగులను పూసుకుంటూ, విద్యార్థులతో కలిసి హోలీ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దికొండ హిమబిందు, జాడి రాజేష్, గణేష్ సుజాత, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యుఐ జనరల్ సెక్రెటరీగా మణికంఠ

**ప్రజాపక్షం/ జైపూర్ :** జైపూర్ మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన మీనుగు మణికంఠను జైపూర్ మండల ఎంఎస్‌యుఐ జనరల్ సెక్రెటరీగా నియమిస్తూ శనివారం రోజున మంచిర్యాల జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు ఆదర్శ్ వర్ధన్ రాజు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షునికి, ఇతర జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం యువత అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేశారు. అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షున్ని శాలువాతో సన్మానించారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** సరైన పోషకాహారం తీసుకోవడం వల్లే తల్లి, బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసీడిఎస్ జగిత్యాల అర్బన్ సూపర్‌వైజర్ కవితా రాణి అన్నారు. శనివారం పట్టణంలోని విజయపురి అంగన్‌వాడీ కేంద్రంలో లబ్దిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు బాలింతలు పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పోషకాహారం టీకాలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత వల్ల గర్భిణీలు బాలింతలు ఎదుర్కోనే ఆరోగ్య సమస్యలు, రక్తహీనతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూపర్‌వైజర్ వివరించారు. గర్భం దాల్చినప్పలికి నుండి ప్రసూతి అయ్యేవరకు గల 1000 రోజుల ప్రాముఖ్యతను వివరిస్తు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. ఆకుకూరలు , చిరుధాన్యాలు, పండ్లు ఆహారంలో ఉండేలా చూసుకోవాలని సూచించారు.అనంతరం తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో టీచర్లు దయావతి, అరుణ, యతీశ్వరి, కళావతి, మాధవి, సీమ, లక్ష్మి , జయమాల, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# ముగిసిన పోషణ్ అభియాన్ ఉత్సవాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పోషణ పక్షోత్సవాలు శనివారంతో ముగిసాయి. కార్యక్రమాల నిర్వహణ వివరాలను సూచించే ఆన్‌లైన్ సైట్‌లో తెలంగాణలో కరీంనగర్ జిల్లా మొదటిస్థానంలో నిలిచింది. కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పౌర సరఫరాల శాఖ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖల సమన్వయంతో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని యుక్త వయస్సు వరకు తీసుకోవాల్సిన ఆహారం గురించి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కిషోర బాలికలు ఎంత మోతాదులో ఏయే ఆహారం తీసుకోవాలో ఐసిడిఎస్ అధికారులు వివరించారు. గిరిజన సాంప్రదాయ, ప్రాంతీయ, స్థానిక ఆహార పద్ధతులు అందులో ఉండే విటమిన్లు గురించి సమాచారాన్ని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణీలకు సీమంత, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టిన గంటలోపు శిశువు ముర్రుపాలు పట్టించాల్సిన ఆవశ్యకతను, 6 నెలల వరకు కేవలం తల్లిపాలు, 7వ నెల నుంచి తల్లిపాలతో పాటుగా ఇవ్వాల్సిన అనుబంధ ఆహారం గురించి తల్లిదండ్రులకు సూచించారు. చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన సదస్సుల ద్వారా వివరించారు. కేవలం ఆడవారికే కాకుండా పోషకాహారం ప్రాధాన్యతను తెలుసుకునేలా మగవారికి వంటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించిన పోషణ పక్షోత్సవ కార్యక్రమాల నిర్వహణ వివరాలను సూచించే ఆన్‌లైన్‌లో తెలంగాణలో కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ సంధర్బంగా జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతిని, ఐసిడిఎస్, పోషణ్ అభియాన్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు.

## నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వాడకందారులకు జరిమానా



**ప్రజాపక్షం / నస్పూర్ :** నస్పూర్ మున్సిపల్ పురపాలక సంఘం కమిషనర్ చిట్యాల సతీష్ ఆదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ఏరియాలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న దుకాణదారులకు జరిమానా విధించారు. ఈ మేరకు శనివారం నస్పూర్ లోని సి.సి.సి కార్నర్, శ్రీరాంపూర్ ఏరియాలో గల వివిధ మద్యం దుకాణాలపై సింగిల్ యూస్ ప్లాస్టిక్ (ఎస్‌యుపి) రైడ్ నిర్వహించగా ప్లాస్టిక్ వాడుతున్న మూడు మద్యం దుకాణాలకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ (అమెండ్మెంట్) రూల్స్ 2016 ద్వారా రూ. 7000 జరిమానా విధించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ (అమెండ్మెంట్) రూల్స్ 2016ను అనుసరించి 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ సంచులను, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధించబడిందని పేర్కొన్నారు. నస్పూర్ పట్టణ ప్రాంత ప్రజలు, వివిధ వ్యాపార యజమానులు 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ సంచులను, సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సోషల్ మీడియా, మత్తుపదార్థాలకు బానిస కావొద్దు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** సోషల్ మీడియా, మత్తు పధార్థాలకు బానిస కావొద్దని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ కోరారు. శనివారం కరీంనగర్ బ్యాంకు కాలనీలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో ఒక్సీ డిడియుజికెవై స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ పొందుతున్న యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సంపత్ స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా ద్వారా యువత ఏ విధమైన ఇబ్బందులు ఎదుర్కుంటున్నారో అవగాహన కల్పించారు. సోషల్ మీడియాతో సమయం వృధా చేసుకుంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికతలో అనేక మార్పులు వస్తున్నాయని, అవన్నీ యువతకు సరైన అవగాహన లేక మోసపోతున్నారన్నారు. 16 నుంచి 21 సంవత్సరాల యువత ఎక్కువగా వివిధ అంశాల గురించి ఇంటర్నెట్‌లో వెతుకుతారని, అలాంటి సంధర్బంలో వివిధ జాబ్, డిస్కౌంట్‌కు సంబంధించిన వాటికి ఆకర్షితులై చెడు మార్గంలో వెళ్తున్నారన్నారు. మంచి పుస్తకాలు చదువుతూ స్కిల్స్ డెవలప్ చేసుకుని మంచి మార్గంలో వెళ్లాలని సూచించారు. సినిమాలు, స్నేహితుల ప్రభావంతో మత్తు పధార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో సెంటర్ మేనేజర్ మమత, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కేసు వర్కర్ సాయికిరణ్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సిబ్బంది జ్యోతి, రాములు, అనూష, హరిప్రసాద్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళాడిగ్రీ కళాశాలకు ఓవరాల్ చాంపియన్‌షిప్




**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ :** కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ వారు నిర్వహించిన మేనేజ్మెంట్ మీట్ ఆరోహణ2024లో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పి.జి కళాశాల విధ్యార్థినులు గెలుచుకున్నారు. ఈ సంధర్బంగా కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ అంశాలలో జరిగిన పోటీలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విధ్యార్థినులు ఆరోహణ 2024లో నిర్వహించిన 7 అంశాలలో బిజినెస్, అడ్మికింగ్, రోల్‌ప్లే, తదితర 6 అంశాలలో ప్రతిభ కనబర్చారని తెలిపారు. దీంతో పాటు ఓవరాల్ చాంపియన్ షిప్ గెలుచుకున్నారని పేర్కొన్నారు. మార్చి 14న నిర్వహించిన వికల్ప 2024 ఓవరాల్ చాంపియన్‌షిప్ గెలుచుకున్నారని, చదువుతో పాటు వివిధ అంశాల్లో శిక్షణ, నైపుణ్యాలను మెరుగు దిద్దేలా తమ బోధన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డా.బి.విజయలక్ష్మి , జి.చంద్రశేఖర్ రెడ్డి, మేనేజ్‌మెంట్ విభాగం, కామర్స్ విభాగం అధ్యాపకులు, కళాశాల విధ్యార్థినులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ నేరడిగొండ :** అంగన్‌వాడీ టీచర్‌పై శాఖపరమైన చర్యలు తీసుకుని లబ్ధిదారులకు న్యాయం చేయాలనీ కోరుతూ గ్రామస్తులు శనివారం ఆందోళన చేపట్టిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సవర్గం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎవరికి తెలియకుండానే అంగన్‌వాడీ టీచర్ రోడ్డు సవర్గం గ్రామానికి మార్చారని సవర్గం గ్రామస్తులు తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ గత నెల రోజుల నుంచి అంగన్‌వాడీ కేంద్రానికి రావడం లేదని, లబ్ధిదారు లకు పంపిణీ చేయాల్సిన నిత్యవసర సరకుల్ని రోడ్డు సవర్గం అంగన్ వాడీ కేంద్రానికి తరలించారని గ్రామస్తులు భీంరావ్, దరాసింగ్, లక్ష్మీ నారాయణ, వినోద్, రాజేశ్వర్ పేర్కొన్నారు. ఈ విషయ మై సీడీపీవో, సూపర్ వైజర్‌కు ఫోన్ చేసిన ఎలాంటి సమాధానం ఇవ్వ డం లేరని వారు ఆరోపించారు. రోడ్డు సవర్గంకు మార్చిన అంగన్ వాడీ కేంద్రానికి తిరిగి సవర్గంలోనే ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలనీ వారు కోరారు.

## టోర్నమెంట్ ప్రారంభం...

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో ఏప్రిల్ 14 నుండి అంబేద్కర్ మినీ స్టేడియంలో మెగా టోర్నీ మెట్‌పల్లి ఛాంపియన్స్ లీగ్ నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌ని ఐపీఎల్ తరహాలో క్రీడాకారులను కొనుగోలు చేసి ఫ్రాంచెస్ల ను ఏర్పాటు చేసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే వారు మొదటిగా ఒకొక్కరు దరఖాస్తు పూర్తి చేసి ఆర్గనైజర్స్ కు అందజేయాలని తెలిపారు. క్రీడాకారులను ఫ్రాంచెస్ వాళ్ళు కొనుగోలు చేసి విడివిడి టీంలుగా ఏర్పాటు చేస్తారు. మొదటిసారిగా మెట్‌పల్లి పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి, మేడిపల్లి, బండలింగాపూర్ మండలాల క్రీడాకారులు అధికసంఖ్యలో పాల్గొని ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని మెట్‌పల్లి ఛాంపియన్ లీగ్ నిర్వాహకులు తెలిపారు. సెల్ నెంబర్స్ మహమ్మద్ అఖిల్ (7981486460), మహమ్మద్ ఇర్ఫాన్ (7013277887), అక్రమ్ అలంఖాన్ (6301844012), మహమ్మద్ షోయబ్ (8185829077) సంప్రదించాలన్నారు.

## 27న ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

### కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతి

**ప్రజాపక్షం/కరీంనగర్ :** వివిధ సమస్యలపై ప్రతి సోమవారం స్వీకరించే ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని హోలీ పండుగ సెలవు నేపథ్యంలో ఈ నెల 27న బుధవారం స్వీకరించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించబడినందున ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉన్నందున బాధితుల నుంచి కరీంనగర్ కమిషనరేట్ కంప్లెంట్ సెల్‌లో ప్రతి సోమవారం మాత్రమే ఫిర్యాదులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సోమవారం హోలీ పండుగ సెలవు దినం కావడంతో 27న స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్‌లోని ప్రతి రోజు పనిదినాలలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 01 గంటల వరకు ప్రజలకు విజిటింగ్ అవర్స్ కలవని తెలిపారు.

## కార్పెంటర్ల ఇండ్లపై అటవీ అధికారులు దాడులు

### రూ. లక్ష విలువైన కలప దుంగలు స్వాధీనం

**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** సిరికొండ మండల కేంద్రంలోని కార్పెంటర్ల ఇండ్లలో శనివారం అటవీశాఖ అధికారులు అకస్మికంగా దాడులు నిర్వహించారు. పలువురు కార్పెంటర్ల ఇండ్లు, గ్రామ శివారులోని ముళ్ల పొదాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన కలప దుంగలను గుర్తిం చారు. ఈ దాడుల్లో సుమారు రూ. ఒక లక్ష విలువ గల కలప దుంగ లు, సైజులను స్వాధీనం పర్చుకుని అటవీ కార్యాలయానికి తరలిం చారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కలప దుంగలను నిల్వ ఉంచి ఇంటి నిర్మాణం కోసం కార్పెంటర్లు కలపను ఉపయోగిం చకూడదని అటవీశాఖ రేంజీ అధికారి బీ. గణేశ్ పేర్కొన్నారు. అక్ర మంగా కలప దుంగలను నిల్వ ఉంచిన కార్పెంటర్లపై శాఖపరమైన చర్యలు తీసుకుని పీడీ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరిం చారు. ఈ దాడుల్లో డిప్యూటీ రేంజీ అధికారి గీరయ్య, బీట్ అధికారు లు విఠల్, ప్రవళిక, బేస్ క్యాంప్ సిబ్బంది జంగు, అరవింద్, నిరం జన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** మండల కేంద్రంలోని అభివృద్ధి శాఖ కార్యాలయంలో నూతన ఎంపిడిఓగా పెద్దపుడి ఆల్బర్ట్ శనివారం బాధ్యతలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం నుంచి బదిలీపై పెంచికల్ పేట్ మండలానికి వచ్చి పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిఓ గంగా సింగ్ మండల అభివృద్ధి శాఖ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

## మోహాల గ్రామంలో ఎంపిఎల్ ప్రీమియర్ లీగ్

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని మొహాల గ్రామంలో ఎంపిఎల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఏప్రిల్ 1నుండి ప్రారంభం అవుతుంది ఈ సందర్భంగా మొహాల క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఆసక్తిగల వారు పేర్లు నమోదు చేసుకోవాలని గెలుపొందిన ఇరుజట్లకు పారితోషికం బహుమతులు ఉంటాయని తెలియజేశారు. సంప్రదించాల్సిన నంబర్లు ఆరు రమేష్ 9100164514, డి విజయ్ 9666320490.

## కాండ్లీ గ్రామంలో వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని కాండ్లీ గ్రామంలో శనివారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అతుల్,డాక్టర్ నైనిక రెడ్డి,టీకాల అధికారి గిరి బాబుక, టీకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మూడు సంవత్సరాల హ్యాండీక్యాప్డ్ బాబుకు స్పెషల్ ట్రీట్మెంట్ ని నిర్వహించారు. అనంతరం ఆ బాబుని నిర్మల ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్లు, ఆశా వర్కర్లు అంగన్వాడీలు పాల్గొన్నారు.

## బిజెపి శక్తి మీటింగ్



**ప్రజాపక్షం/కడెం :** మండలంలోని చిన్న బెల్లాల్ గ్రామంలో బిజెపి శక్తి మీటింగ్ లో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,పార్లమెంట్ ఇంచార్జ్ ఫుల్ లైమర్ సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కే.శ్రీనివాస్,నాయకులు జక్కుల సత్తయ్య యాదవ్, మోహన్ నాయక్ ,మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

### ఎంపిగా ఆత్రం సక్కును గెలుపించుకోవాలి... ఎంఎల్ఎ కోవ లక్ష్మి



**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** కార్యకర్తలే బిఆర్ఎస్‌కి పట్టుకొమ్మలని ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవలక్ష్మి అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోవలక్ష్మి మాట్లాడుతూ పార్టీ ఎంపి అభ్యర్థిగా ఆత్రం సక్కును ప్రకటించిందని, ముక్కవోని దీక్షతో ప్రతి కార్యకర్త కంకనబద్దులై ఆయన గెలుపుకు కృషి చేయాలన్నారు. పల్లెలో ప్రతి రోజు బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమంపై చర్చించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలకు కష్టాలే తప్ప సంక్షేమం లేదన్న విషయాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకేళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త, నాయకుడిపై ఉందన్నారు. ఎవ్వరి గ్రామాల్లో వారు పార్టీ కోసం ప్రచారం చేయాలన్నారు. అవకాశవాదులు పార్టీని వీడినప్పటికి ఎలాంటి నష్టం లేదన్నారు. పార్టీ వదిలి వెళ్లిన వారిని మళ్లి పార్టీకి తీసుకునేది లేదని స్పష్టం చేశారు. ఎంపి అభ్యర్థి ఆత్రం సక్కు మాట్లాడుతూ పార్లమెంట్ నియోజవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి పట్టుందని ఇటీవల జరిగిన ఎన్నికల్లోను పార్టీకి ప్రజలు ఓట్లు వేసినట్లు తెలిపారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీని విశ్వశిస్తున్నారని, మనం చేయాల్సిందల్లా ప్రతి ఓటరును కలిసి కెసిఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన పార్టీ ఏం చేస్తుందో ప్రజలకు చెప్పాలన్నారు. కేవలం సోషల్ మీడియాలో వచ్చిన వాటిని నమ్మి ప్రజలు మోసపోవద్దని, సంక్షేమ పథకాలు నేరుగా వస్తున్నాయ అని అడిగి తెలుసుకోవాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు తప్ప ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఆరు గ్యారంటి పథకాలు అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్రావు, జెడ్‌పిటిసిలు అజయ్, దుళ్ళాదాబాయి, ఎంపిపిలు మల్లికార్జున్ యాదవ్, సౌందర్య, మోతీరాం, నాయకులు మార్సు కోల సరస్వతి, బుర్సు పోచయ్య, గంధం శ్రీనివాస్, ఇంతీయాజ్ లాలా, అబ్దుల్లా, అలీబిన్ మద్, రవి, ఎత్తేశ్యాం, సంజీవ్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ :** పార్లమెంటు ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బూత్‌స్థాయిలో చురుకైన అయిదుగురు సభ్యులకు అవకాశం కల్పించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు డివిజన్ ఇంచార్జిలు నగర కమిటీతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని బూత్‌లలో మూడు రోజులలో చురుకైన అయిదుగురు సభ్యులను నియమించాలని, ఆరు గ్యారంటీల అమలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, కేంద్రంలో పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశంలోనూ ప్రజాపాలన వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని, సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు ఇంకా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, జీడి రమేష్, అస్తపురం రమేష్, కమ్రోద్దీన్, మామిడి సత్యనారాయణ రెడ్డి, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, ఎండి చాంద్ పాషా, శెహెన్నా, పెద్దిగారి తిరుపతి, కీర్తి తదితరులున్నారు.

## అబద్ధాలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

### మాజీ ఎంఎల్ఎ సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/గంగాధర :** కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి స్వయంగా రైతుబంధు అడిగితే చెప్పు తీసి కొడతామంటున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఇంచార్జి పన్యాల భూపతిరెడ్డిలు దుయ్యబట్టారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గంగాధర మండలంలో ఏర్పాటు చేసిన చొప్పదండి నియోజకవర్గం 6 మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ మాట్లాడకుండా కాళేశ్వరం, కెసిఆర్ అంటూ కాలం వెల్లదీస్తున్నారన్నారు. కెసిఆర్ పాలనలో రైతులకు అందిన నీళ్లు కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓటు వేసి మోసపోయి గోసపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ రాష్ట్రం 10 సంవత్సరాల వెనక్కి వెళ్లిందన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరూ తామే అభ్యర్థిగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాల పునాదలుపై పరిపాలనలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రావడానికి 420 హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాడన్నారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు అంటున్న ముఖ్యమంత్రి అమలు గాని ఆరు గ్యారంటీల ప్రచారం కోసం పేపర్ ప్రకటనల కోసం డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయో ప్రజలకు చెప్పాలన్నారు. కెసిఆర్‌పై కోపంతో లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టారని, ఢిల్లీ నుంచి గల్లీదాకా అబద్దాలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బిజెపి పార్టీలను ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

## పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో ఎసి సౌకర్యం కల్పించాలి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ ప్రాంతంలోని జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో ఎసి సౌకర్యం కల్పించాలని ఎఐటియుసి గుర్తింపు సంఘం నాయకులు అన్నారు. ఈ మేరకు శనివారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన డిప్యూటి ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీ సైదాలు మాట్లాడుతూ శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ పైన పర్సనల్ డిపార్ట్‌మెంట్‌ను రేకుల షెడ్డుతో నిర్మించడం వల్ల వేసవిలో ఎండలు తీవ్రతరం అయినందున పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే వారికి తీవ్రంగా ఇబ్బంది కలుగుతుందని అన్నారు. కాబట్టి వెంటనే పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో ఎసి సౌకర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, శశిధర్, కళ్యాణి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి పౌరులు



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ :** నేటి విద్యార్థులే రేపటి పౌరులని స్థానిక ఎస్‌ఐ కొమురయ్య అన్నారు. శనివారం జాగృతి మండల మాజీ కన్వీనర్ నగునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జ్యూస్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరును తీసుకురావాలని అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, యువకులు చప్పిడి కొండయ్య, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్మల్‌కు కోదండరామ్




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆదివారము మధ్యాహ్నాయు 2.30 గంటలకు తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యములో నిర్మల్ లోని పెన్సనర్సు సంఘ భవనములో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్సనర్సు సమస్యలు ప్రభుత్వ విధానాలు అనే అంశము పై సదస్సు కలదు ఇట్టి సదస్సునకు ముఖ్య అథితులుగా ప్రో॥ కోదండరాము హాజరు కానున్నందున పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్సనర్లు రైతులు కార్మికులు ప్రజలు హాజరు కావల్సిందిగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి టిపిజెఎసి చైర్మన్ ఆరెపల్లి విజయ్ కుమార్ అందరిని ఆహ్వానిస్తున్నారు. తమ తమ సమస్యలను విన్నవించుకునే అవకాశము ఉంటుంది.అని గ్రహించగలరు.ఈ కార్యక్రమములో విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఎం.సి లింగన్న గారు.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాజిద్ అహ్మద్ ఖాన్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరము ఇఫ్తార్ విందు ఏర్పాటు కలదని తెలియజేశారు.

## శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు.

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతిపురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. శనివారం ఆలయంలోని యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహమూర్తి చార్యులు స్వామివారి మూల విరాట్, ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని యజ్ఞ మండపంలో స్వామివారిని అవహనం చేసి శాంతి యజ్ఞం ప్రారంభించారు. అనంతరం స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు, మంత్రరాజం జానకి రామకృష్ణచార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ఆరె నరేందర్, కుమ్మరి పెల్లి మల్లేష్, దొనికెన మహేందర్, కనపర్తి సురేష్, కట్కం నారాయణ, తులి శ్రీధర్, రాధారపు ప్రవీణ్, బాస మల్లేష్, బర్మ రాజు, గుడ్ల అశోక్, భూక్య బాపులాల్, శంకర్, జితేందర్, గంగారాం, చిన్న రాజం, రెడ్డి, లస్మన్న, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడిన ప్రజాప్రతినిధులు

**ప్రజాపక్షం/పెగడపల్లి :** లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల బిఆర్ఎస్ పార్టీకి చెందిన పెగడపల్లి జడ్పిటిసి, ల్యాగలమర్రి ఎంపిటిసిలు కాంగ్రెస్‌లో చేరారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నేతృత్వంలో పెగడపల్లి జడ్పిటిసి కాసుగంటి రాజేందర్ రావు, ల్యాగలమర్రి ఎంపిటిసి మందపెల్లి అంజయ్య, వెల్గటూర్ మాజీ ఎంపిపి పొనుగోటి శ్రీనివాస్‌రావు శనివారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం సీఎంను శాలువాతో సత్కరించారు.

## కారు ఢీకొని బాలుడి మృతి



ప్రజాపక్షం/కడెం : మండలంలోని కొత్త మద్ది పడగ గ్రామంలో మోతె నర్సయ్య కొడుకు మహర్షి(3) తన ఇంటి ముందు ఉండగా సాధుల మహేష్ యొక్క కారు నెంబర్ టిఎస్ 16యుడి 3903 కారు అజాగ్రత్తగా అతివేగంతో రివర్స్ తీయగా వెనకాలే ఉన్న మహర్షి పైకి కారు ఎక్కి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుని తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ మద్యం పట్టివేత



ప్రజాపక్షం/తానూర్ : మండలంలోని బెల్తరోడా గ్రామంలో శనివారం బెల్ట్ షాప్‌లో 33లీటర్ల నిలువ ఉంచిన అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎస్ఐ లోకం సందీప్,తెలి పిన వివరాల ప్రకారం బెల్తరోడా గ్రామంలో ఉన్న బెల్ట్ షాపులోను పోలీసు సిబ్బందితో తనిఖీ చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన 33 లీటర్ల మద్యం లభించింది సుమారు మద్య యొక్క విలువ రూ.19,780 అనంతరం మజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనం తరం ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉత్తమ ఆశా వర్కర్‌గా విజయ



ప్రజాపక్షం/ ముత్తారం : అనారోగ్య బారిన పడిన ప్రజలకు అందుబాటులో ఉంటూ విశేష సేవలు అందిస్తూ జిల్లా స్థాయి అధికారులచే శభాష్ అని పించుకుని ఉత్తమ సేవల ప్రశంస పత్రం పొరుపల్లి గ్రామానికి చెందిన ఆశ వర్కర్ విజయ అందుకు న్నారు. పెద్దపల్లి జిల్లాముత్తారం మండలంలోని పొరుపల్లి గ్రామపంచాయతీ లో ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న విజయ గ్రామపంచాయతీ లోని ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి శని వారం విజయ ను పెద్దపల్లి జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్ చేతుల మీదిగా సత్కరించి ప్రశంస పత్రం అందజేశారు.

## సింగరేణి ఓసీపి.3 స్టోర్స్‌ను తనిఖీ చేసిన జీఎం



ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ : సింగరేణి రామగుండం రెండవ డివిజన్ ఓసిపి.3 ప్రాజెక్టు స్టోర్స్ ను స్టోర్స్ జనరల్ మేనేజర్ మాచారయ్య శనివారం తనిఖీ చేపట్టారు. ఇక్కడికి వచ్చిన ఆయన ప్రాజెక్టులోని విలువైన భారీ యంత్రాల విడిభాగాలు, వీరి వీరిగా వినియోగించే ఇతర విలువైన పరికరాలు నిలువవుంచే స్టోర్స్ ను, స్క్రాప్ తనిఖీ చేశారు. ఇక జీఎం వెంట డివిజన్ ఇంజనీర్ నరసింహారావు, డీజీఎం ప్రాజెక్టు స్టోర్స్ రామకృష్ణ, ఆర్జీ 1 ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి నమ్మక ద్రోహం చేసిన కట్టప్ప ఎవరు..?

### వాట్సాప్ గ్రూపులో వైరల్ అవుతున్న కట్టప్ప స్టోరీ..!

ప్రజాపక్షం/ ముత్తారం : అధికార కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో పార్టీకి నమ్మక ద్రోహం ఓ కట్టప్ప చేశారంటూ..! ఓ వాట్సాప్ గ్రూపులో కట్టప్పపై వార్తను టైప్ చేసి షేర్ చేయడంతో ఆ గ్రూపులో వైరల్ గా మారి కట్టప్ప ఎవరు అనేదానిపై కాంగ్రెస్ నేతల్లో చర్చనీయాం శంగా మారింది. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో అసలు ఈ కట్టప్ప ఎవరు..? అడవి శ్రీరాంపూర్ గ్రామం నుండి పార్టీకి నమ్మకద్రోహం చేసింది ఎవరు అనేదానిపై కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు ఆరా తీస్తున్నారు. కన్న తల్లి లాంటి నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడ వాలని చూసిన ఆ కట్టప్ప ఎవరు..? అనే కోణంలో కాంగ్రెస్ నాయకులకు చర్చనీయాంశంగా మారింది. పార్టీకి ద్రోహం చేయాలని చూసిన కట్టప్ప గుర్తించి కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుని పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ పలువురు నాయకులు కోరుతున్నప్పటికీ అసలు ఈ కట్టప్ప వ్యవహారం ఎప్పుడు బయట పడు తుందో ఎవరు ఆ కట్టప్ప పార్టీకి ద్రోహం చేయాలని చూసినా ఎంతటి వారైనా పార్టీ నుండి శిక్ష పడాలంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా వాట్స్ అప్ గ్రూపులో ఈ వార్తపై పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టప్ప గురించే పలువురు నేతలు ముత్తారం మండలంలో చర్చించుకుంటున్నారు.

## ఆడపిల్లను బతకనిద్దాం... చదవనిద్దాం...

### గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

### జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు.శనివారం రోజు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లా స్త్రీ సాధికారిత కేంద్రం సమన్వయంతో గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం – 1994, యం.టి.పి. యాక్ట్ గురించి రాఘవాపూర్, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, టి.బి. సిబ్బందికి అవగాహన కార్యక్ర మమును నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లను బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఆడపిల్ల సృష్టికి మూలం కావున భృణ హత్యలను నివారించుటకు క్షేత్ర స్థాయిలో అన్ని శాఖలతో కలసి పనిచేద్దాం అని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ లేదా పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహిం చిన వారికి చట్టప్రకారం 3సం.ల వరకు జైలు శిక్ష, రూ.10,000 లు జరిమాన, అలాగే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అదేవిదంగా యం.టి.పి. చట్టం క్రింద రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆసుపత్రులే యం.టి.పి. చేయుటకు అర్హులు. వారు అనవసరంగా గర్భస్రావాలు చేసినచో ఈ చట్టం క్రింద శిక్షార్హులు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమములో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, సి.హెచ్. స్వప్న, దొరకమ్మ, వెంకటే శ్వర్లు, ప్రతాపరెడ్డి, ఎ. మధుసూధన్, ప్రభాకర్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి సభ

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : సివిల్ సప్లయ్ హమాలీల ఆధ్వర్యంలో గోదాం వద్ద కామ్రేడ్ పెండారి ముత్యం అధ్యక్షతన జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశా నికి కామ్రేడ్ యస్.బాలరాజు, ఏఐటియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిధిగా హాజరైనారు. కామ్రేడ్ ఎస్.విలాస్ ఏఐటియూసి రాష్ట్ర కార్య దర్శి,కామ్రేడ్ కే.శ్రీనివాస్ చారి ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరైనారు. అమరయోధులు సర్దార్ భగత్ సింగ్,రాజగురు,సుఖదేవ్‌ల వర్ధంతి సభ సిపిఐ ఏఐటియూసి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించారు.భగత్ సింగ్ దేశంలో సోషలిజం స్థాపక లక్ష్యంగ దేశ స్వాతంత్ర్యము ఉద్యమంలో పాల్గొ న్నారని,ఈ రోజు భగత్ సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్ లను బ్రిటిష్ వారు దీనికి వ్యతిరేకించి ఈ ఘటన దేశా స్వాతంత్ర పోరాటం ఉధృతంగా జరగడానికి తోడ్పదు తుందని అంటూ ఉరి ఖంబం ఎక్కారని అన్నారు. సోష లిజం భావనతో యువకులు, కార్మికులు, నడవాలని మత వాదులను, పెట్టుబడి దారులను ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్. ఎస్.కే. ఆజం, విఠల్, భీమేష్, రమేష్ పుండలీక్ పాల్గొన్నారు.

## మహిళా సాధికారత ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్ : మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాల యంలోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో కుట్టు మిషన్‌పై అవగాహన సదస్సు నిర్వ హించారు. టైలరింగ్ శిక్షణ పొంది ఉపాధి పొందే మహిళలను స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ కుట్టడానికి గుర్తించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెద్ద మొత్తంలో క్లాత్ కట్టింగ్ మిషన్లతో క్లాత్ కట్టింగ్ చేయ డంపై రిసోర్స్ పర్సన్ అంజలి శిక్షణ ఇచ్చారు. అలాగే మహిళా సాధికారత ఫైనాన్షియల్ లిటరసీ సంధ్య మహి ళలకు ఆర్థిక ద్రవయోల్బణంపై అవగాహన కల్పిం చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలపై పొదుపు నిర్వహణ బడ్జెట్‌పై వివరించారు. ప్రతి ఒక్క మహిళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. హెల్ప్ లైన్ నంబర్స్, సఖి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు, అంగన్వాడీ, సీనియర్ సిటిజన్స్ డిజి టల్ ఫైనాన్షియల్ లిటరసీ, సైబర్ సెక్యూరిటీ పై అవగా హన కల్పించారు. డీఆర్డిఓ రవీందర్, ఏడీఆర్డీ ఓ రవి కుమార్‌లు శిక్షణను పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఏపీఎం కళ్యాణి, జిల్లా సమైక్య అధ్యక్షులు సరస్వతీ, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ, మహిళలు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీవారి రథోత్సవం



ప్రజాపక్షం/యైటింక్లయిన్ కాలనీ : స్థానిక శ్రీ వేంకటే శ్వర స్వామీ ఆలయంలో ఈ నెల 19 నుండి ప్రారంభ మైన 38వ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. రాత్రి ఆలయం నుండి కాలనీ ప్రధాన వీధిలో గుండా, భక్తజనుల కోలాటాల మధ్య, శ్రీవారి రథోత్సవం జరిగింది. కన్నుల పండువగా జరిగిన రథో త్సవంలో ఆలయ అర్చకులు జగన్నాథ చారి, మధుసూ దనాచారి, సింగరేణి అధికారుల కుటుంబాలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తజనులు పాల్గొన్నారు.

## పట్టణ కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ప్రజాపక్షం/ముత్తారం : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం కేంద్రంలో కేంద్ర బలగాలతో శనివారం సాయంత్రం ఎసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ రామగుండం సిపి ఆదేశాల మేరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలం దరికి అన్నివేళలా ధైర్యంగా పోలీసులు ఉంటారని చెప్పేందుకే ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎసిపి మడత రమేష్ తో పాటు మంథని సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు వెంకట కృష్ణ, రాణీ వర్మ, ముత్తారం ఎస్సై మధుసూదన రావు,కేంద్ర బలగాలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికా రులను ఆదేశించారు.శనివారం పట్టణంలోని చాణక్య ఉన్నత పాఠ శాలలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిం చాలని అన్నారు.కేంద్రాలలో త్రాగునీరు, అత్యవసర మందులు,వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని,పరీక్షల నిర్వహణలో ఎటు వంటి కాపీయింగ్ కి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని అధి కారులను ఆదేశించారు.ప్రతి ఒక్క విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలని భద్రతా సిబ్బందికి సూచించారు.పరీక్షా కేంద్రంలోనికి మొబైల్ ఫోన్లు,స్మార్ట్ వాచ్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దని ఆదేశిం చారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్,ప్రింటింగ్ దుకాణాలను మూసివేయాలని సూచించారు.

## హమాలీ కార్మిక సంఘం ఏఐటియూసి జనరల్ బాడీ సమావేశం

ప్రజాపక్షం/భైంసా : భైంసా వ్యవసాయ మార్కెట్ హమాలీ కార్మిక సంఘం ఏఐటియూసి జనరల్ బాడి సమావేశం మార్కెట్ యార్డ్ లో కామ్రేడ్ బన్నాదే శివాజీ,అధ్యక్షతన జరిగింది. కార్యక్ర మానికి కామ్రేడ్ యాస్ బాల రాజు,ఏఐటియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా హాజరైనారు.కామ్రేడ్ యస్.విలాస్ ఏఐ టియూసి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే శ్రీనివాస్ చారి,ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరైనారు. కామ్రేడ్ యస్ బాలారాజు మాట్లాడుతూ మార్కెట్ హమాలీ,దడువాయి కార్మికులకు ఏఐటి యూసి హక్కులు సాధించాయి.అని అన్నారు.భైంసా మార్కెట్ హమాలీలకు,దడువాయి,చాట కార్మికులకు ప్రమాద భీమ3 లక్షలు సాధించామని, హమాలీ,రేట్లు పెంచుకున్నా మని,అన్నారు.ప్రభుత్వంతో మనం బోనస్, మట్టి ఖర్చులు 20.000/ పెన్షన్ కొరకు ప్రభుత్వం తో పోరాటం చేయాలని అన్నారు. హమాలీలకు, కార్మికులు ఐక్యమత్యంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ యస్.కే.హాజీ, సట్వాజి, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ బియ్యాన్ని సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : వానాకాలం (2023/2024) కస్టమ్ మిల్లింగ్ రైస్(సిఎంఆర్) బియ్యాన్ని సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పౌర సర ఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణిత గడువులోగా సీఎంఆర్ బియ్యాన్ని అందజేయాలనీ సూచించారు. మిల్లర్లు అధికారిక వింగ్స్ యాప్‌లో సీఎంఆర్ నమోదును వేగవంతం చేయాలని అన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం మిల్లులకు సీఎంఆర్ కోసం కేటాయించిన ధాన్యం తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సంధిత,డిఎం శ్రీకళ, అధికారులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

